సీఎం జగన్‌తోనే సొంతింటి కల సాకారం

- ఆర్థిక సాధికారత దిశగా అడుగులు
- అన్ని పథకాల్లో మహిళలకే ప్రాధాన్యం
- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు


ఉణుదుర్రులో జగనన్న ఇళ్ల స్థల పట్టాను అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్


జక్కరంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేస్తున్న పాతపాటి వాసు

ఉండి: అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బాసటగా నిలుస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బుధవారం మండల శివారు ఉణుదుర్రు గ్రామంలో జగనన్న లేఅవుట్‌లోని లబ్ధిదారులైన 98 మందికి ఇంటి స్థల శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ నిలువనీడ లేక నిరుపేదలు నానా ఇబ్బందులు పడేవారని ఎప్పుడైతే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారో ఆనాటి నుంచి పేదవాడి స్థితిగతులు మారిపోయాయని తెలిపారు. పలురకాల సంక్షేమ పథకాలతో సీఎం జగన్ పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు. దీంతో ప్రతి ఒక్కరూ వారి పిల్లల్ని తప్పనిసరిగా చదివించడంతో పాటు జగనన్న అందిస్తున్న ఆర్థిక సహాయంతో సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి నిరుపేదలు పడుతున్న బాధలు చూసిన జగన్‌మోహన్‌రెడ్డి 32 లక్షల మందికి ఇంటిస్థలాలు అందించారన్నారు. గతంలో మోసపూరిత వాగ్దానాలు చేసి ఓట్లు దండుకున్న టీడీపీ నాయకులు ప్రజలకు ముఖం చాటేసి ఇప్పుడు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మీ, ఎంపీటీసీ అల్లూరి మాధవి, కూనపరాజు వర్మ, గొర్రుముచ్చు సుందర్‌కుమార్, రెడ్డి కనకదుర్గ, నడింపల్లి నర్సింహరాజు, మాజీ సర్పంచ్ పైలా సత్యనారాయణ, దాట్ల కామరాజు, గోపే మనోహర్, కొల్లాబత్తుల రాజారత్నం, యాళ్ళ విజయకుమారి, కొండుబోయిన నాగసూరి తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేరిన ఘనత సీఎం జగన్‌దే

కాళ్ల: పేదొడికి సొంతింటి కల నేరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర క్షత్రీయ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు తెలిపారు. కాళ్ల మండలం జక్కరం గ్రామంలో జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని నిలబెట్టుకోవాలని కోరారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలను మోసం చేసే చరిత్ర చంద్రబాబుది, అయితే ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందజేస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదని స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వంలో సాధ్యం కాని సంక్షేమం, అభివృద్ధి జగనన్న ప్రభుత్వంలో చూస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన చేతులు మీదుగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూచిపూడి పద్మావతి, లక్ష్మపతి రాజు,వేగేశ్న సూర్యనారాయణ రాజు, అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వృద్ధాశ్రమానికి మంచాలు వితరణ


భీమవరంలో వృద్ధాశ్రమానికి మంచాలు అందచేస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరం పట్టణం తాడేరు రోడ్డులోని వృద్ధాశ్రమానికి దాతల సహకారంతో బుధవారం 15 మంచాలను అందజేశారు. శ్రీవిజ్ఞానవేదిక ప్రోత్సహంతో అర్జున్ స్టీల్స్ అధినేత చల్లగంట్ల సూర్యనారాయణ సహకారంతో మంచాలను అందించారు. ఈసందర్భంగా విజయవాడకు చెందిన వ్యాపారవేత్త మిత్తింటి మధుసుధన్‌రావు మాట్లాడుతూ వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, నిమ్మపూడి లక్ష్మీ నారాయణ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, రాహుల్ సాయి, లాస్య, ఎస్ కే చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలి


హెచ్‌వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

నరసాపురం: వేసవిలో మంచినీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. హెడ్‌వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించారు. ఆలమ్, క్లోరిన్ గ్యాస్ సిలండర్లను సమృద్ధిగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం మంచినీటి చెరువులో 14 అడుగుల నీటి నిల్వ ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ఆర్ రమేష్, ఏఈ వై.సునీల్ ఉన్నారు.

శెట్టిబలిజ సంఘం మండలకమిటీ నియామకం


సంఘం మండల కమిటీని అభినందిస్తున్న శ్రీనివాస్

పోడూరు: శెట్టిబలిజ సంక్షేమ సంఘం పోడూరు మండల నూతన కమిటీని నియమించినట్టు జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా మామిడిశెట్టి భద్రయ్య, అధ్యక్షుడిగా బండి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుబ్బల ఈశ్వరరావు, కోశాధికారిగా జుత్తుగ శ్రీను, యూత్ అధ్యక్షుడిగా బాలం ప్రసాద్‌లు నియామితులయ్యారు. శెట్టిబలిజల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కుక్కల శ్రీనివాస్ సూచించారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కాశీకి సత్కారం


కాశీని సన్మానిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపికైన సందర్భంగా పట్టణానికి చెందిన గాయత్రి స్మార్థ పురోహిత సంఘ సభ్యుడు ఈరంకి కాశీని బుధవారం స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కాశీ నియామకం అభినందనీయమన్నారు. ఆలయ ఈఓ యాళ్ల సూర్యనారాయణ, గాయత్రి స్మార్థ పురోహితన సంఘ సభ్యులు నేదునూరి శ్రీనువాసు, తనికెళ్ల శ్రీనివాసు, కడియాల శ్రీనివాసు, అర్చకులు కిష్టప్ప, పూర్ణయ్య, అనిల్, వీరబాబు, నిట్టల శైలజ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ


క్రికెట్ కిట్ అందిస్తున్న ఉమాబాల, గోపి

పాలకొల్లు అర్బన్: యువత క్రీడల్లో నైపుణ్యం సాధించి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారవ్వాలని వైఎస్సార్ సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు కార్యాలయంలో బుధవారం యువతకు క్రికెట్‌లు అందజేసి మాట్లాడారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడల గోపి మాట్లాడుతూ మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను సీఎం జగన్ నిర్వహించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పార్టీ యువజన నాయకుడు గుడాల సాయిబాలాజీ, ఉచ్చుల స్టాలిన్ పాల్గొన్నారు.

నేడు లక్ష చామంతులతో మావుళ్లమ్మకు పూజలు

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని మావుళ్లమ్మ అమ్మవారికి గురువారం లక్ష చామంతులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొంటారు.

మొగల్లు పంచాయతీ కార్యదర్శిపై విచారణ


మొగల్లు విచారణ నిర్వహిస్తున్న డీఎల్‌పీఓ బాలాజీ

పాలకోడేరు: మొగల్లు పంచాయతీ కార్యదర్శిగా పని చేసి బదిలీపై వెళ్లిన కనుమూరి వెంకటరాజు పై నేతల శ్యామ్ కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు బుధవారం డీఎల్‌పీఓ సీహెచ్ బాలాజీ విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఆదేశాల మేరకు ఈ విచారణ చేస్తున్నామన్నారు. కనుమూరి వెంకటరాజు పంచాయతీ సొమ్మును తన సొంత అకౌంట్ ద్వారా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించాడని, ఆరోపించిన శ్యామ్ కుమార్ అందుకు సాక్ష్యంగా ఆయన నిర్వహించిన 34 ఓచర్లను 13 లక్షల మేర విచారణాధికారికి సమర్పించారు. ఈ విచారణలో పూర్వపు పంచాయతీ కార్యదర్శి వెంకటరాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం

- నియోజకవర్గంలో 62 సచివాలయాలు పూర్తి
- 203 రోజులు పూర్తి చేసుకున్న గడపగడపకు కార్యక్రమం
- గడప నిధులు రూ. 12.20 కోట్లతో 240 పనులు దాదాపు పూర్తి


లబ్ధి పొందిన వృద్ధుడికి సంక్షేమ వివరాల్ని బ్రోచర్ ద్వారా తెలియజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ (ఫైల్)

ఆకివీడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు జరుపుతున్న పథకాలు చరిత్ర సృష్టిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లోని వార్డు సచివాలయాల పరిధిలో ప్రజా సమస్యల్ని తెలుసుకుని వాటిని తక్షణం పరిష్కరించేందుకు మార్గం చూపడంతో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం విజయపథంగా ఉండి నియోజకవర్గంలో నడుస్తుంది. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి 203 రోజులు డబల్ సెంచరీ కొట్టి, ఆయా సమస్యల పరిష్కారానికి మోక్షం లభించింది. నియోజకవర్గంలోని 77 సచివాలయాలకు గాను 62 సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి అయింది. నియోజకవర్గంలో మొత్తం 96,460 గడపలకు గాను ఇప్పటి వరకూ 71, 195 గడపల్లో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు పర్యటించి ప్రజలకు వారు పొందిన లబ్ధిని బ్రోచర్‌ల ద్వారా తెలియజేశారు. ఆయా ప్రాంతాల్లో మౌలిక సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రజల వద్ద నుంచి మౌలిక సదుపాయాల కల్పనకు 288 ఫిర్యాదులు అందాయి. ఆయా సచివాలయాల్లో వచ్చిన సమస్యల్ని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు నర్సింహరాజు గ్రామస్తులతో మమేకమై సుమారు 240 పనులకు అనుమతులు మంజూరు చేసి నిధులు కేటాయించారు. నియోజకవర్గంలోని 62 సచివాలయాల పరిధిలో డ్రెయిన్లు, సీసీ రోడ్లు, సంప్ తదితర పనులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

అభివృద్ధికి తోడ్పడిన గడప గడపకూ



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం చూపింది. పచ్చమీడియా చేస్తున్న ఆరోపణల్లో అర్థం లేదు. ఉండి నియోజకవర్గంలో 203 రోజులు ప్రతి గడప వద్దకూ వెళ్లి వారు లబ్ధిపొందిన విషయాలు తెలుసుకుని వారి సమస్యల్ని పరిష్కరించాం. 240 పనులు చేపట్టి రూ. 12.20 కోట్లు వ్యయంతో డ్రెయిన్లు, సీసీ రోడ్లు నిర్మించాం.

పీవీఎల్.నర్సింహరాజు, డీసీసీబీ చైర్మన్.

రూ.12 లక్షలతో మూడు సీసీ రోడ్లు



కొల్లేరు తీరంలోని కాళింగ గూడెంలో రూ. 12 లక్షల వ్యయంతో మూడు సీసీ రోడ్లు నిర్మించాం. గత కొన్నేళ్లుగా మట్టి రోడ్లుగా ఉన్న వీటిని గతంలో గ్రావెల్‌వేసి కాలిబాటగా అభివృద్ధి చేశాం. సీసీ రోడ్ల నిర్మాణంతో తమ గ్రామంలో ప్రజలకు రహదారి మార్గం సుగమనమైంది.

–గురువెల్లి అన్నపూర్ణ, సర్పంచ్, కాళింగ గూడెం, ఆకివీడు మండలం.

చదువుతో పాటు సత్ప్రవర్తన ముఖ్యం


పాఠశాలకు కంప్యూటర్ కుర్చీలు బహుకరిస్తున్న పూర్వపు విద్యార్థులు

కాళ్ల: విద్యార్థులకు చదువుతోపాటు సత్ప్రవర్తన ముఖ్యమని అదే మన తల్లిదండ్రులకు, విద్యాబుద్దులు నేర్పిన గురువులకు గౌరవాన్ని తెస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ అన్నారు. కాళ్ల మండలం ఏలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983–84 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయంతో సుమారు రూ.1.50 లక్షల విలువైన 30 కంప్యూటర్ కుర్చీలు డీఈఓ వెంకటరమణ చేతుల మీదుగా బహుకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వారి సహకారాన్ని వినియోగించుకుని విద్యార్థులు చదువులో ఉన్నత స్థాయిలో రాణించి తద్వారా పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి మేలు చేయాలని సూచించారు. కార్పొరేట్ కాలేజీల్లో వినియోగించే కుర్చీలు బహుకరిస్తున్న పూర్వ విద్యార్థులను ఈసందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ వెంకటరమణను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భూపతిరాజు జగ్గరాజు, ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు, పూర్వ విద్యార్థులు మంతెన రవివర్మ, మాణిక్యాలరావు, మోహనలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు జీవీ సత్యనారాయణరాజు, మంతెన రామకృష్ణంరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వరలక్ష్మి, బంధ్రెడ్డి అది, కొండా రమణ, జేమ్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలపై స్పష్టత అవసరం

భీమవరం (ప్రకాశంచౌక్): ఎన్నికల ప్రక్రియలోని ప్రతి అంశంపై అవగాహన, పూర్తి స్పష్టత ఉండాలని, తెలియని ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సీ.వీ.ప్రవీణ్ ఆదిత్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా జాయింటు కలెక్టరు చాంబర్‌లో ఉండి నియోజకవర్గ నాలుగు మండలాలు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్ జారీ నుంచి నామినేషన్లు, పోలింగ్, లెక్కింపు, ఫలితాలు వెల్లడి తదితర అంశాల పై అధికారులకు దిశా,నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం, అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కమీషన్ 'హ్యాండు బుక్' లోని ప్రతి క్షుణ్ణంగా చదవాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన క్షణం నుంచి ఆయా కార్యాలయాల్లో ప్రజాప్రతి నిధులతో కూడిన చిత్రపటాలు, ముఖ్యమంత్రి, తదితరులతో ప్రచురించబడిన ఇతర వాల్ పోస్టర్లను తొలగించాలన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసే మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, అందుకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండి, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు మండలాలు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

వీల్‌చైర్ బహూకరణ

భీమవరం: అనారోగ్యంతో బాధపడుతున్న గురువుకు పూర్వ విద్యార్థులు వీల్ చైర్ అందించి గురువు పట్ల ఉన్నతబావాన్ని చాటుకున్నారు. భీమవరం పట్టణం వాడ్రేవువారి వీధిలోని రోటరీ వికలాంగుల ఉచిత ప్రాథమిక పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుని సుజాత ఇటీవల అనారోగ్యంతో నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. గురువు నడవడానికి పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న పాఠశాల పూర్వ విద్యార్థులు వీల్ చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ 23ఏళ్ల క్రితం తన వద్ద విద్యాబుద్దులు నేర్చుకున్న విద్యార్థులు నన్ను పరామర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దిడ్ల సురేష్, గుత్తుల గోవింద్, రంగలక్ష్మి, జి పెద్దింట్లు, సౌదామిని, టి శంకర్, కె శ్రీనివాసరెడ్డి, ఎం నాగేంద్ర, కె మురళి, నల్లారి పెద్దింట్లు, కరుకు వెంకటపతిరాజు, నిమ్మల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


భీమవరంలో ఉపాధ్యాయిని సుజాతకు వీల్‌చైర్ అందజేస్తున్న దృశ్యం

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ, జనసేన నాయకులు

యలమంచిలి: కులమతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే తెలుగుదేశం, జనసేనతో పాటు ఇతర పార్టీల వారిని వైఎస్సార్ సీపీ లోకి ఆకర్షిస్తున్నాయని వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల అన్నారు. మండలంలోని వడ్డిలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన నాయకులు బుధవారం వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఉమాబాల, గోపి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో చేరికలు ఇవి ఆరంభం మాత్రమే అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం ఉప్పెనలా చేరికలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వడ్డిలంక వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆరుమిల్లి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళ కార్యదర్శి మద్దా చంద్రకళ, వైఎస్సార్ సీపీ నాయకులు శీలం రామారావు, టి.ప్రవీణ్ తదితరులు ఉన్నారు.


గూడూరి ఉమాబాల, గుడాల గోపి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు

వరకట్న వేధింపులపై కేసు నమోదు

ఆకివీడు: మండలంలోని చినమిల్లిపాడు గ్రామానికి చెందిన కొనుకుమల్లు నవ మణిని భర్త ఏసు దయ, అత్తమామలు అధనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బీ.నాగబాబు చెప్పారు. నిడమర్రు మండలం బావాయి పాలెంకు చెందిన ఏసు దయతో ఏడేళ్ల క్రితం వివాహమైందని, ఇద్దరు పిల్లలు పుట్టిన కొద్ది రోజుల నుంచి అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఆమె ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు తెలిపారు. వీరవాసరం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను బుధవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హయాంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పార్టీని ఆశీర్వదించాలని కోరడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జిల్లా, మండల స్థాయి నాయకులు, బూత్ కన్వీనర్లు ,గృహ సారథులు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.25 వేలు విరాళం

భీమవరం(ప్రకాశం చౌక్): మావుళ్లమ్మ అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన కలిదిండి కృష్ణంరాజు తల్లితండ్రులు కలిదిండి సూర్యనారాయణ రాజు, అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం రూ. 25 వేలు విరాళం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బుద్ద మహలక్ష్మీ నగేష్, చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

పెనుగొండ: పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజరు టి.పోచమ్మ అన్నారు. బుధవారం సిద్ధాంతంలో కొబ్బరితోట పాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు యు.భారతి, ఎ.అరుణకుమారి, సీహెచ్ నాగమణి, ఎం సువర్ణకుమారి, గర్భిణులు, బాలింతలు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

సాగునీటిని సక్రమంగా వాడుకోవాలి

యలమంచిలి: వంతుల వారీ విధానంలో సాగునీటిని సక్రమంగా వాడుకోవాలని నరసాపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈద అనిల్‌కుమారి కోరారు. సాగునీటి వంతుల వారీ విధానం అమలును బుధవారం ఆమె శిరగాలపల్లి, పెనుమర్రు, కట్టుపాలెం, నారినమెరక, మట్లపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ దాళ్వా పంటకు ఎట్టి పరిస్థితుల్లో సాగునీటి ఎద్దడి రాకుండా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. రైతులు ఐకమత్యంగా ఉండి సాగునీటిని సక్రమంగా వాడుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి చిందులూరి దేవి మాట్లాడుతూ సాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవడానికి ప్రతి గ్రామంలో ఇరిగేషన్ లస్కర్, గ్రామ వ్యవసాయ సహాయకుడు, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌తో గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రైతులు ఏ ఇబ్బంది వచ్చినా వారిని సంప్రదించాలన్నారు. వంతుల సమయంలో కొబ్బరి తోటలకు నీరు తోడవద్దని రైతులను కోరారు.

సమన్వయంతో పనిచేయాలి

పోడూరు: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ వంకా రవీంద్ర పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం చక్కని వేదికని ఆయన అన్నారు. జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సుమంగళి సాగర్‌లు మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీలు ఇందుకూరి సీతారామరాజు, గుబ్బల సత్యనారాయణ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా పాలన

పాలకొల్లు అర్బన్: బాబాసాహెబ్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ప్రశంసించారు. పాలకొల్లు మండలం పూలపల్లి అంబేడ్కర్ భవనంలో బుధవారం రాత్రి నిర్వహించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎస్సీ మాల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని రాజ్యాంగం దళితులకు కల్పించిన హక్కుల అనే అంశంపై మాట్లాడారు. విద్య, వైద్యంతో పాటు పేదలందరికీ ఇళ్లు నిర్మించిన ఘనత దేశంలో సీఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. శ్మశానవాటికలు లేవని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రతి గ్రామంలోనూ ఎస్సీలకు ఎకరం భూమి శ్మశాన వాటిక కోసం కేటాయించడానికి జీఓ విడుదల చేశారని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ రాజ్యాంగంలో సీఎం జగన్ రాజకీయ పదవుల్లో సామాజిక న్యాయం పాటించారన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి మాట్లాడుతూ పేదలకు, పెత్తందార్లకు జరిగే యుద్ధంలో వైఎస్సార్‌సీపీని గెలిపించడానికి దళితులంతా సిద్ధం కావాలని కోరారు. 27 దళిత స్కీమ్‌లు రద్దు చేశారని ఎమ్మెల్యే నిమ్మల చేస్తున్న దుష్ప్రచారాన్ని దళితులంతా తిప్పికొట్టాలన్నారు. టిడ్కో గృహాల్లో టీడీపీ నేతలు భారీ ఎత్తున అవినీతి చేశారని, ఎమ్మెల్యే నిమ్మల అబద్ధాన్ని నిజం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్, ఎంపీ అభ్యర్థి ఉమాబాల, నియోజకవర్గ ఇన్‌చార్జి గోపిలను గజమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో మాలమహనాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ , ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు చీకటమిల్లి మంగరాజు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు పాల్గొన్నారు.